క్లుప్తంగా

సంప్రదాయాలను భవిష్యత్ తరాలకు అందించాలి



ఉగాది పచ్చడి పంపిణీ చేస్తున్న జోగు రామన్న

ఆదిలాబాద్‌టౌన్: సనాతన హిందూ ధర్మంలో ఉగాది పండగ సంస్కృతి, సంప్రదాయాలకు అద్దం పడుతుందని మాజీ మంత్రి, బీఆర్‌ఎస్ జిల్లా అధ్యక్షుడు జోగు రామన్న అన్నారు. ఉగాది పండుగ సందర్భంగా ఆదివారం జిల్లా కేంద్రంలోని వినాయక్‌చౌక్‌లో ప్రజలకు ఉగాది పచ్చడి పంపిణీ చేసి చేశారు. సంప్రదాయాలను రానున్న మరిన్ని తరాలకు అందించేలా బీఆర్‌ఎస్ ఆధ్వర్యంలో ప్రతియేటా ఉగాది పచ్చడి వితరణ కార్యక్రమాన్ని చేపట్టడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఆర్థిక సాయం



ఆర్థిక సాయం అందిస్తున్న ఉద్యోగస్తులు

ఇంద్రవెల్లి: మండలంలోని బిక్కుతండా గ్రామంలో ఇటీవల సెడ్మాకి చంద్రకాంత్ అనే వ్యక్తి ఆత్మహత్య చేసుకొని మృతి చెందగా.. బిక్కుతండా గ్రామంలోని ఉద్యోగస్తులు ఆదివారం బాధిత కుటుంబానికి రూ. 21 వేలు, గ్రామ యూత్ ఆధ్వర్యంలో నిత్యావసర సరుకులు పంపిణీ చేశారు. ఆపదలో ఉన్న కుటుంబాలను గ్రామయూత్. ఉద్యోగ సంఘం ఆధ్వర్యంలో తమవంతు సాయం చేసి ఆదుకుంటామన్నారు. కార్యక్రమంలో గ్రామపెద్దలు రాథోడ్ పర్సురాంనాయక్, రాథోడ్ రాంనివాస్‌నాయక్, భీంసింగ్, నూర్‌సింగ్, శేషరావ్, విజయబాయి, ఆడే రామేశ్వర్, సవరామ్, పూల్‌చంద్, తుల్సిరాం, ఆత్రం పర్సురాం, ప్రకాష్, సీతారాం పాల్గొన్నారు.

కార్యవర్గం ఎన్నిక

బజార్‌హత్నూర్: మండలంలోని దేగామ గ్రామంలో ఉగాది పండుగను పురస్కరించుకుని మున్నూరుకాపు సంఘం నూతన కార్యవర్గాన్ని ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా మల్లేసూల విజయ్, ఉపాధ్యక్షుడిగా పోరెడ్డి నర్సయ్య, కోశాధికారులుగా కొడారి నరేశ్, తోట గంగన్న, సలహాదారులుగా బొడ్డు భోజారెడ్డి, ఎడ్ల నడ్పి లస్మన్న, గాజుల వెంకటరమణ, పాశవు గణపతి, నాలకంటి శంకర్, అంగ శంకర్, తీగల శ్రీనివాస్‌లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

విశ్వహిందూ పరిషత్ కమిటీ..

తాంసి: విశ్వహిందూ పరిషత్ తాంసి గ్రామ కమిటీని జిల్లా అధ్యక్షుడు బోండ్ల నారాయణ సమక్షంలో ఆదివారం ఎనుకున్నారు. గ్రామ అధ్యక్షుడిగా దాతాజీ కార్తీక్, ఉపాధ్యక్షుడిగా గోవర్ధన్, కార్యదర్శిగా గుగ్గిల వెంకటస్వామి, సహాయ కార్యదర్శిగా అఖిల్, మార్కండేయలతో పాటు గ్రామ కమిటీ సభ్యులుగా దీపక్, రాహుల్ రెడ్డి, కిశోర్‌లను ఎన్నుకున్నారు. కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్ సభ్యులు కృష్ణ, అక్షయ్, సాయి పాల్గొన్నారు.

అనాథ చిన్నారులకు చేయూత

నార్నూర్: గాదిగూడ మండలంలోని దాబా(కె) గ్రామానికి చెందిన సోయం తూర్పబాయి, కిషన్ దంపతులు అనారోగ్యంతో మృతి చెందడంతో అ నాథలైన చిన్నారులకు అభిమన్యు వాట్సాప్ గ్రూప్ అండగా నిలిచింది. గ్రూప్ అడ్మిన్ సామాజిక కార్యకర్త మెస్రం శేఖర్ బాబు ఆదివారం గ్రూప్ సభ్యులతో కలిసి బాధిత చిన్నారులకు రూ. 36, 700 నగ దు అందజేశారు. చిన్నారులకు ఆర్థిక సాయం చేసేందుకు ప్రతిఒక్కరూ ముందుకు రావాలన్నారు. కార్యక్రమంలో కార్యక్రమంలో సార్మేడి మండాడి దౌలత్ రావు, గిత్తేదారు కొడపజకు, యోగేష్, పూ సం బాదిరావు, మెస్రం లింగు, మెస్రం రామారావు పాల్గొన్నారు.

బంజారా భాషను గుర్తించడం హర్షణీయం

ఇచ్చోడ: దేశంలో హిందీ తర్వాత పదకొండు రాష్ట్రాల్లో ఎక్కువగా మాట్లాడే బంజారా గోర్ బోలి భాషను ప్రభుత్వం గుర్తించి అసెంబ్లీలో తీర్మాణం ప్రవేశపెట్టడం హర్షనీయమని బోథ్ నియోజకవర్గ బంజారా సంఘం అధ్యక్షుడు ధారవత్ నరేందర్ నాయక్ అన్నారు. ఆదివారం ఇచ్చోడలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. సీఎం రేవంత్ రెడ్డికి, మంత్రులకు కృతజ్ఞతలు తెలిపారు.

వ్యవసాయ క్షేత్రంలో రామకృష్ణ హరి జపం

ఇచ్చోడ: మండలంలోని ముస్తాపురే అశోక్ వ్యవసాయ క్షేత్రంలో ఆదివారం ఉగాది పండుగను పురస్కరించుకొని జయ జయ రామకృష్ణ హరి జపం నిర్వహించారు. గురుదాస్ మిట్టపల్లి శంకరయ్య ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. సనాతన ధర్మాన్ని కాపాడుకునే బాధ్యత ప్రతీఒక్కరిపై ఉందన్నారు. ప్రతీ ఊళ్లో హన్మన్ చాలీసా పఠనం గావించే విధంగా హన్మన్ చాలీసా పుస్తకాలను ముద్రించి ఉచితంగా అందచేస్తున్నట్లు తెలిపారు.



బజార్‌హత్నూర్‌లో..



బేల: బురాన్‌పూర్ శివారులో..



ఇచ్చోడ: తలమద్రిలో..



ఇంద్రవెల్లి: పూజలు చేసి పనులు ప్రారంభిస్తున్న రైతు



నేరడిగొండ: పూజలు చేస్తున్న గ్రామస్తులు



తలమడుగు: పంచాంగ పఠనం చేస్తున్న పండితుడు

ఘనంగా ఉగాది

జిల్లా వ్యాప్తంగా ఆదివారం ఉగాది పండుగను ఘనంగా జరుపుకున్నారు. ప్రజలు విశ్వావసునామ సంవత్సరానికి ఘన స్వాగతం పలికారు. ఉదయమే ఆలయాలకు వెళ్లి ప్రత్యేక పూజలు చేశారు. షడ్రుచులతో ఉగాది పచ్చడ చేసి రుచి చూశారు. అనంతరం బురెలను ఆరగించారు. ఆలయాల వద్ద వేద పండితులు శ్రవణ పంచాగం వినిపించారు. రైతులు పంట చేలోకి వెళ్లి, అరక కట్టి వ్యవసాయ పనులు చేపట్టారు. – సాక్షి, నెట్‌వర్క్



తాంసి: పూజలు చేస్తున్న రైతు కుటుంబం



సిరికొండ: పనులు ప్రారంభిస్తున్న రైతు కుటుంబం



నార్నూర్: పంచాంగం వింటున్న గ్రామస్తులు



ఆదిలాబాద్‌రూరల్: పూజలు చేస్తున్న రైతులు

త్వరలోనే మొక్కజొన్న కొనుగోళ్లు

- జిల్లాలో నాలుగు కేంద్రాల్లో కొనుగోళ్లు
- ఇప్పటికే దళారులకు అమ్ముకుంటున్న రైతులు

జిల్లాలో మొక్కజొన్న సాగు వివరాలు (ఎకరాల్లో)

సాధారణ సాగు	4,559
గతేడాది సాగు	14,415
ఈ ఏడాది సాగు	18,220

బోథ్: ఎట్టకేలకు మార్క్‌ఫెడ్ ఆధ్వర్యంలో మొక్కజొన్న పంటను కొనేందుకు ప్రభుత్వం రంగం సిద్ధం చేస్తోంది. జిల్లాలో నాలుగు కేంద్రాల్లో కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నట్లు మార్క్‌ఫెడ్ అధికారులు పేర్కొంటున్నారు. జిల్లాలో ఆదిలాబాద్, బోథ్, ఇచ్చోడ, ఇంద్రవెల్లిలో మొక్కజొన్న కేంద్రాలు ఏర్పాటు చేయనున్నారు. మరో నాలుగు రోజుల్లో కొనుగోళ్ల ప్రారంభం కానున్నట్లు సమాచారం. క్వింటాలు మొక్కజొన్నకు రూ. 2225 మద్దతు ధరను ప్రభుత్వం ప్రకటించింది.

నాణ్యమైన పంటను తీసుకురావాలి

కొనుగోలు కేంద్రాలకు రైతులు నాణ్యమైన మొక్కజొన్న పంటను తీసుకురావాలని మార్క్‌ఫెడ్ అధికారులు పేర్కొంటున్నారు. నాణ్యమైన పంటను తీసుకువచ్చి రూ.2225 మద్దతు ధర పొందాలన్నారు. పంటలో చెత్త లేకుండా చూడాలని పంటలో 14 శాతం కంటే తక్కువ తేమ ఉండాలని అధికారులు సూచిస్తున్నారు.

ఇప్పటికే దళారులకు అమ్ముకున్న రైతులు..

పంట చేతికి రావడంతో ప్రభుత్వం మొక్కజొన్న కొనుగోళ్లపై స్పష్టత ఇవ్వకపోవడంతో జిల్లాలోని కొంతమంది రైతులు దళారులకు తక్కువ ధరలకు పంటను విక్రయించారు. తక్కువ ధరకు విక్రయించడంతో వారు నష్టపోయారు. క్వింటాలుకు రూ. 2050 నుంచి రూ. 2100ల మధ్య ధరకు విక్రయించారు. దీంతో ఒక్కో రైతు చాలానే నష్టపోయారు. గతంలో కంటే దిగబడి తక్కువ వచ్చిందని రైతులు వాపోతున్నారు. కాగా మద్దతు ధరను పెంచాలని కోరుతున్నారు.



ఆరబెట్టిన మొక్కజొన్న పంట

తక్కువ ధరకు విక్రయించాను

ఈరైతు పేరు సింధేకర్ గణేష్, పన్నెండెకరాల్లో మొక్కజొన్న పంట సాగు చేశాడు. ఎకరానికి 30 క్వింటాళ్ల మొక్కజొన్న పంట దిగుబడి వచ్చింది. కొనుగోళ్ల విషయమై ఎలాంటి సమాచారం ఇవ్వకపోవడంతో, గత్యంతరం లేక దళారులకు ఎకరానికి రూ. 2100ల చొప్పున అమ్ముకున్నాను.

– సింధేకర్ గణేష్, రైతు, బోథ్

త్వరలోనే కొనుగోలు చేస్తాం

మొక్కజొన్న కొనుగోళ్లను ప్రారంభిస్తాం. జిల్లాలో నాలుగు కేంద్రాల్లో కొనుగోళ్లు చేపట్టనున్నాం. ప్రస్తుతం ఆయా మార్కెట్‌లో ఇతర పంటల కొనుగోళ్లు నడుస్తున్నాయి. శనగ పంట కొనుగోళ్లు పూర్తయిన తరువాత మొక్కజొన్న కొనుగోళ్లను ప్రారంభిస్తాం.

– ప్రవీణ్ రెడ్డి, మార్క్‌ఫెడ్ జిల్లా మేనేజర్

సంక్షిప్తం..

వీడీసీ ఆధ్వర్యంలో పంచాగ శ్రవణం

ఇచ్చోడ: మండల కేంద్రంలో ఉగాది పండుగను పురస్కరించుకొని ఆదివారం సాయిబాబా ఆలయంలో వీడీసీ ఆధ్వర్యంలో పంచాగ శ్రవణం నిర్వహించారు. ఆలయ పూజరి చందన్ పాండ్యే ఆధ్వర్యంలో పంచాగ శ్రవణం వినిపించారు. వీడీసీ అధ్యక్షుడు పెరమండ్ల నారాయణ, ప్రధాన కార్యదర్శి రేణిగుంట సురేశ్, బీఆర్‌ఎస్ మండల కన్వీనర్ ఏనుగు కృష్ణారెడ్డి, కళ్లెం నారాయణరెడ్డి, జలైజాకు పాల్గొన్నారు.

సహజ పానీయాలు సేవించాలి

ఆదిలాబాద్: ప్రకృతి నుంచి సహజంగా వచ్చే పానీయాలను మాత్రమే ప్రజలు సేవించాలని జన విజ్ఞాన వేదిక రాష్ట్ర కార్యదర్శి నూతుల రవీందర్ అన్నారు. ఉగాది పండుగను పురస్కరించుకొని ఆదిలాబాద్ బస్టాండ్‌లో ఆదివారం ఉగాది పచ్చడి పంపిణీ చేశారు. ఆయన మాట్లాడుతూ శీతల పానీయాలకు వ్యతిరేకంగా సహజపానీయాలను మాత్రమే సేవించాలనే ఉద్దేశంతో ఉగాది పచ్చడి పంపిణీ కార్యక్రమానికి శ్రీకారం చుట్టడం జరిగిందన్నారు. కార్యక్రమంలో వేదిక జిల్లా అధ్యక్షుడు ఉమాకాంత్, ప్రధాన కార్యదర్శి ఊషన్న, లింగారెడ్డి, గంగన్న, నారాయణ, లింగన్న, సంతోష్, నాగరాజు, రంజిత్, ఆర్టీసీ ఉద్యోగులు పాల్గొన్నారు.

ఉగాది సంబురాల్లో ఎమ్మెల్యే

ఉట్నూర్‌రూరల్: మండంలోని లక్కారం గ్రామంలో కుమ్మరి సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉగాది వేడుకల్లో ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పాల్గొన్నారు. ప్రజలకు ఉగాది పచ్చడి పంపిణీ చేశారు. నూతన సంవత్సరం అన్నివర్గాల ప్రజల జీవితాల్లో కొత్త వెలుగులు నింపాలని ఆకాంక్షించారు. నాయకులు మర్సుకోల తిరుపతి, శ్రీను, రఘు, రాజేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

స్మార్ట్ టీవీ విరాళం

ఆదిలాబాద్‌టౌన్: జిల్లా కేంద్రంలోని తెలంగాణ రాష్ట్ర వయో వృద్ధుల సమాఖ్య ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన ఉగాది సంబరాల్లో సామాజిక కార్యకర్త ముదుపు మౌనిశ్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా రూ.35వేల విలువైన స్మార్ట్ టీవీ విరాళంగా అందజేశారు. కార్యక్రమంలో అధ్యక్షుడు దేవిదాస్ దేశ్‌పాండే, ఉదారి నారాయణ, న్యాయవాది లింగారెడ్డి, రాంకులకర్ణి, వామన్ గుండావార్, నర్సిములు, కిషన్ పాల్గొన్నారు.

నేడు వేంకటేశ్వర స్వామి కల్యాణం

నేరడిగొండ: మండల కేంద్రంలోని శ్రీదేవి భూదేవి సహిత శ్రీవేంకటేశ్వర స్వామి కల్యాణాన్ని సోమవారం నిర్వహించనున్నట్లు ఆలయ నిర్వాహకులు ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 8 గంటల నుంచి పూజలు ప్రారంభించడం జరుగుతుందన్నారు. అనంతరం మహా అన్నదాన ప్రసాదం ఉంటుందని, భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి శ్రీదేవి భూదేవి సహిత శ్రీ వేంకటేశ్వర స్వామి ఆశీస్సులు పొందాలని కోరారు.

పాస్టర్ ప్రవీణ్ పగడాల మృతి తీరని లోటు

నేరడిగొండ: పాస్టర్ ప్రవీణ్ పగడాల మృతి తీరని లోటని పాస్టర్ క్రాంతికుమార్ బక్కూరి అన్నారు. ఆదివారం మండల కేంద్రంలోని మోరియా చర్చిలో ప్రార్థన అనంతరం పాస్టర్ ప్రవీణ్ పగడాల సంతాప సభ నిర్వహించారు. పాస్టర్ ప్రవీణ్ పగడాలకు దేవుడు ఇచ్చిన జ్ఞానం, ఆయన ప్రజలకు చేసిన సేవలను గుర్తు చేశారు. చర్చి విశ్వాసులు, సంఘ పెద్దలు, క్రైస్తవులు పాల్గొన్నారు.

సీఎంఆర్‌ఎఫ్ చెక్కులు పంపిణీ

బోథ్: మండల కేంద్రానికి చెందిన అంబటి లక్ష్మికి మంజూరైన రూ. 18,000ల సీఎంఆర్‌ఎఫ్ చెక్కును బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ ఆదివారం అందజేశారు. అలాగే తలమడుగు మండలంలోని కుచులపూర్ గ్రామానికి చెందిన సురేశ్ అనే లబ్ధిదారుడికి మంజూరైన రూ. 22,500, గుడిహత్నూర్ మండలంలోని కొల్హారి గ్రామానికి చెందిన గొండ్ పంచపుల రూ. 30,000 విలువ గల సీఎంఆర్‌ఎఫ్ చెక్కులను ఎమ్మెల్యే పంపిణీ చేశారు.

సీసీరోడ్డు పనులు ప్రారంభం

ఇచ్చోడ: మండలంలోని ముఖరా(బి) గ్రామంలో ఆదివారం సీసీరోడ్డు పనులను మాజీ సర్పంచ్ అడవ్ మారుతి ప్రారంభించారు. బోథ్ ఎమ్మెల్యే అనిల్‌జాదవ్ రూ. 4 లక్షలు సీసీరోడ్డు నిర్మాణం పనులకు నిధులు మంజూరు చేసినట్లు మాజీ సర్పంచ్ అడవ్‌మా రుతి తెలిపారు. గ్రామాల అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేకంగా నిధులు మంజూరు చేస్తున్నట్లు పేర్కొన్నారు.

పోస్టర్ ఆవిష్కరణ

గుడిహత్నూర్: మండల కేంద్రంలోని అతి పురాతన శివాలయం వద్ద ఏటా నిర్వహించే అఖండ హరినామ సప్తాహ పోస్టర్‌ను ఆలయ కమిటీ సభ్యులు ఆదివారం ఆవిష్కరించారు. ఆలయ కమిటీ చైర్మన్ ధర్మపాల్ అగ్రవాల్ మాట్లాడారు. ఏప్రిల్ 3 నుంచి వారం రోజుల పాటు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు.

క్రీడలతో మానసికోల్లాసం



క్రీడా పోటీలు ప్రారంభిస్తున్న గోక గణేష్‌రెడ్డి

తలమడుగు: క్రీడలతో మానసికోల్లాసం కలుగుతుందని మాజీ జెడ్పీటీసీ గోక గణేష్ రెడ్డి అన్నారు. ఆదివారం మండలంలోని రుయ్యాడి గ్రామంలో వాలీబాల్ పోటీలను ప్రారంభించారు. ప్రతిఒక్కరూ క్రీడలపై ఆసక్తి పెంచుకోవాలన్నారు. యువత చెడు వ్యవసనాలకు దూరంగా ఉండాలన్నారు. కార్యక్రమంలో పోతారెడ్డి, ప్రవీణ్‌రెడ్డి, అశోక్, గాజుల సాంబశివ, ప్రకాష్ రెడ్డి, గంగన్న, బాలాజీ, వెంకట్‌రెడ్డి, సతీష్ రెడ్డి, మహేందర్, రాకేశ్, సాయికిరణ్, మల్లేష్, గంగన్న, ప్రవీణ్ పాల్గొన్నారు.

అంబేడ్కర్ జయంతి ఘనంగా నిర్వహించాలి

- ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు

ఇంద్రవెల్లి: ఇంద్రవెల్లి మండల కేంద్రంలో ఏప్రిల్ 14న నిర్వహించే అంబేడ్కర్ జయంతిని ఘనంగా నిర్వహించాలని ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ అన్నారు. ఆదివారం ఇంద్రవెల్లి దళిత సంఘాల నాయకులతో కలిసి అంబేడ్కర్ జయంతి పోస్టర్ ఆవిష్కరించారు. బడుగుబలహీనత వర్గాల్లో వెలుగులు నింపిన మహనీయుడని కొనియాడారు. ప్రజలు, మేధావులు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ ముఖడే ఉత్తం, అంబేడ్కర్ మెమోరియల్ అసోసియేషన్ ఇంద్రవెల్లి మండల అధ్యక్షుడు సోన్‌కాంబ్లే మనోహర్, కాంగ్రెస్ నాయకులు, దళిత సంఘాల నాయకులు పాల్గొన్నారు.



పోస్టర్ ఆవిష్కరిస్తున్న నాయకులు

సమాజంలో కవులు, రచయితల పాత్ర కీలకమైంది

ఉట్నూర్‌రూరల్: సమాజంలో కవులు, రచయితల పాత్ర కీలమైందని ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు అన్నారు. ఆదివారం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఉట్నూర్ సాహితి వేదిక దేవకీయా సాహితి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉగాది వేడుకల్లో పాల్గొన్నారు. మనిషి జీవితంలో చివరికి మిగిలేది జ్ఞానమొక్కటేనని అన్నారు. అనంతరం కవులను, రచయితలను శాలువాతో సత్కరించారు. కవులు, రచయిలు ఆత్రం భీంరావు, మెస్రం మనోహర్, కట్ట లక్ష్మణచారి, మర్సుకోల తిరుపతి, బంకట్‌లాల్, మోతిరాం పాల్గొన్నారు.

క్రీడా స్ఫూర్తి ప్రదర్శించాలి

ఆదిలాబాద్‌రూరల్: క్రీడాకారులు క్రీడా స్ఫూర్తిని ప్రదర్శించాలని మాజీ మంత్రి జోగు రామన్న అన్నారు. ఆదివారం మండలంలోని తంతోలి గ్రామంలో గ్రామ యూత్ సభ్యులు నిర్వహించిన క్రికెట్ పోటీలు ప్రారంభించారు. క్రీడాకారులను పరిచయం చేసుకున్న క్రీడాకారులకు అభినందనలు తెలిపారు. ఆయన మాట్లాడుతూ ఓటమి చెందిన క్రీడాకారులు గెలుపు కోసం కృషి చేయాలన్నారు. గ్రామీణ యువత అన్నిరంగాల్లో రాణించేలా జోగు ఫౌండేషన్ ప్రోత్సాహం అందిస్తుందన్నారు. భవిష్యత్ లక్ష్యంగా గత బీఆర్‌ఎస్ ప్రభుత్వంలో ఐటీ టవర్‌తో పాటు నర్సింగ్ కాలేజ్ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ నాయకులు సేవ్వా జగదీష్, కుమ్ర రాజు, మాజీ జెడ్పీటీసీ ఇజ్జగిరి అశోక్, అజయ్, దాసరి రమేష్, దమ్మపాల్, కొండ గణేష్, రంగినేని శ్రీనివాస్, బట్టు సతీష్, సురేందర్, దయాకర్, అశోక్, నిర్వాహకులు వంశీకృష్ణ, శ్రీకాంత్, ప్రశాంత్, రాము పాల్గొన్నారు.

ప్రజా సంక్షేమంపై దృష్టి సారించాలి

ఆదిలాబాద్‌టౌన్: బీజేపీ, కాంగ్రెస్ నాయకులు ప్రచారానికే పరిమితం కాకుండా ప్రజా సంక్షేమంపై దృష్టి సారించాలని మాజీ మంత్రి జోగు రామన్న హితవు పలికారు. ఆదిలాబాద్ పట్టణంలోని రణదీవేనగర్, ఇంద్రానగర్, కుర్షీద్‌నగర్, హమాలీవాడ కాలనీలకు చెందిన పలువురు యువకులు బీఆర్‌ఎస్‌లో చేరారు. పట్టణంలోని పార్టీ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో ఆయన వారికి కండువాలను కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఎమ్మెల్యే పాయల శంకర్, తన కుమారుడు అభివృద్ధిని విస్మరించి భూ కబ్జాలకు పాల్పడుతున్నారని ఆరోపించారు. కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు అజయ్, విజ్జగిరి నారాయణ, దాసరి రమేశ్, కోవ రవి, కొండ గణేష్, అడప తిరుపతి, ఉగ్గే విట్టల్ పాల్గొన్నారు.

శ్రీరామనవమి శోభాయాత్రకు తరలిరండి

ఆదిలాబాద్: శ్రీరామనవమి ఉత్సవ సమితి ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలో ఏప్రిల్ 6న నిర్వహించనున్న శ్రీరామనవమి శోభాయాత్రకు తరలిరావాలని సమితి సభ్యుడు రాళ్ల బండి మహేందర్ పిలుపునిచ్చారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని శ్రీరామచంద్ర గోపాలకృష్ణ మఠంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మఠాధిపతి యోగానంద సరస్వతి స్వామి చేతుల మీదుగా శోభాయాత్ర పోస్టర్ ఆవి ష్కరించారు. శ్రీరామచంద్ర గోపాలకృష్ణమఠం నుంచి శోభాయాత్ర ప్రారంభించడం జరుగుతుందన్నారు. హిందువులు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో మ ద్నే సురేందర్, అభియాదవ్, నిఖిల్, సచిన్, చాణ క్య, సాయి, మింట్, అర్జున్, అజయ్ పాల్గొన్నారు.

కంపెనీ యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలి

ఆదిలాబాద్‌టౌన్: మావల మండల కేంద్రంలో ఎలాంటి అధికారిక అనుమతులు లేకుండా నిర్వహిస్తున్న టీఎల్‌జీ కంపెనీ యాజమాన్యంపై వెంటనే చర్యలు తీసుకోవాలని అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ జిల్లా కన్వీనర్ అక్షయ్ డిమాండ్ చేశారు. ఆదివారం జిల్లా కేంద్రంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. టీఎల్‌జీ మార్కెటింగ్ సెంటర్ పేరిట జీఎస్టీ, ట్రైనింగ్ పర్మిషన్, బిల్డింగ్ పర్మిషన్, గుర్తింపు కాపీ లేకుండానే యువతీ యువకులను జాబు పేరిట మోసం చేస్తుందన్నారు. దీంతో మోసపోయిన బాధితులతో కలిసి ఎస్పీకి ఫిర్యాదు చేశామన్నారు. మావల పోలీస్‌స్టేషన్‌లో కేసు నమోదు కావడంతో ఆ కంపెనీ బండారం బట్టబయలైదన్నారు. ఇందుకు బాధ్యులైన కంపెనీ యజమాన్యంపై చర్యలు తీసుకోవాలన్నారు. సమావేశంలో మహేశ్, శివ సాయి, భార్గవ్ పాల్గొన్నారు.

మైనార్టీల సంక్షేమానికి కృషి

బజార్‌హత్నూర్: రాష్ట్రంలో మైనార్టీల సంక్షేమానికి ప్రభుత్వం కృషి చేస్తుందని బోథ్ మార్కెట్ కమిటీ చైర్మన్ బొడ్డు గంగారెడ్డి అన్నారు. ఆదివారం మండల కేంద్రంలోని మసీద్‌లో ముస్లిం సోదరులకు రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో పాల్గొన్నారు. పేదలకు ఇందిరమ్మ గృహాలు, ఇతర సంక్షేమ పథకాలు అందేలా చూస్తామన్నారు. కార్యక్రమంలో ఎస్సై అప్పారావ్, మాజీ జెడ్పీటీసీ మల్లేపూల నర్సయ్య, కాంగ్రెస్ జిల్లా అధికార ప్రతినిధి పసుల చంటి, జల్కే పాండురంగ్, మజర్, యూసుప్, విఠల్, కిషన్, సల్మాన్, సాదిక్‌అహ్మద్, షఫీఅహ్మద్, నారాయణ, దేవన్న, శివుడు పాల్గొన్నారు.

'కట్న కానుకలు తీసుకోవద్దు'

బోథ్: సొనాల మండలంలోని పార్డి(బి) గ్రామస్తులు ఉగాది సందర్భంగా పలు నిర్ణయాలు తీసుకున్నారు. ఆదివారం గ్రామంలో సమావేశమైన గ్రామస్తులు అందరి సమక్షంలో పలు తీర్మానాలు చేశారు. ఇకపై గ్రామంలో జరిగే పెళ్లిళ్లల్లో కాట్నకానుకలు తీసుకోవద్దని తీర్మానించారు. ఎర్రబొట్టు, కుంకుమ బొట్టు కార్యక్రమాల్లో రెండు వాహనాలు మాత్రమే తీసుకెళ్లాలన్నారు. కార్యక్రమంలో గ్రామస్తులు పాల్గొన్నారు.

14వ రోజుకు చేరిన దీక్షలు

కై లాస్‌నగర్: ఆదిలాబాద్ పట్టణం న్యూహౌజింగ్ బోర్డు పరిధిలోని సర్వే నెంబర్ 170, ఆదిలాబాద్ రూరల్ మండలంలోని నిషాన్‌ఘాట్‌లో కనీస సౌకర్యాలు కల్పించాలనే డిమాండ్‌తో కలెక్టరేట్ ఎదుట సీపీఐ ఆధ్వర్యంలో చేపట్టిన రిలేదీక్షలు 14వ రోజుకు చేరాయి. ఆదివారం ఉగాది పండుగ అయినప్పటికీ పార్టీ నాయకులు దీక్షల్లో కూర్చుని తమ నిరసన తెలిపారు. జిల్లా కార్యదర్శి ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ గత పదేళ్లుగా ఆయా కాలనీల్లో పేదలు గుడిసెలు వేసుకుని జీవిస్తున్నారన్నారు. అక్కడ సౌకర్యాలను కల్పించాలన్నారు. దీక్షలో గణేష్ , మహ్మద్ అక్బర్ అలీ, షేక్ తాజుద్దీన్, షేక్ అనీఫ్, బత్తుల గంగారెడ్డి పాల్గొన్నారు.

ఎమ్మెల్యేకు సన్మానం

ఉట్నూర్‌రూరల్: లంబాడాలు మాట్లాడే గోర్‌బోలి భాషను 8వ షెడ్యూల్లో చేర్చాలని రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని హర్షిస్తూ బంజారా సంఘం నాయకులు సంతోషం వ్యక్తం చేశారు. ఆదివారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యేను మర్యాద పూర్వకంగా కలిసి సన్మానించారు. కార్యక్రమంలో నాయకులు భీంరావు, రాందాస్, రామారావు, ముకుంద్, గనేశ్, శ్రావణ్ పాల్గొన్నారు.

రేవంత్‌రెడ్డి చిత్రపటానికి క్షీరాభిషేకం

ఉట్నూర్ ఐబీ చౌరస్తాలో సీఎం రేవంత్‌రెడ్డి చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. కార్యక్రమంలో లంబాడా నాయకులు రామారావు, రాందాస్, గంగారాం నాయక్, గడ్డం ప్రకాశ్, వినోద్, రమేశ్, సుధాకర్ నాయక్, అనిల్, వసంత్‌రావు పాల్గొన్నారు.

ఉగాదికి చేపల వేట



చేపలు పడుతున్న యవకులు

బజార్‌హత్నూర్: ఉగాది పండుగను పురస్కరించుకుని ప్రతీ సంవత్సరం లాగే ఆదివారం బజార్‌హత్నూర్ గ్రామ సమీపంలో గల కడెం వాగులో నీరు అడుగంటడంతో గ్రామస్తులు, యువకులు చేపల వేట చేపట్టారు. చేపలు పట్టుకొని ఇళ్లకు వెళ్లారు.

తాంసి: ఉగాది పండుగతో పాటు ఆదివారం సైతం కలిసి రావడంతో చేపలకు డిమాండ్ పెరిగింది. ఉగాది రోజున చేపలు తినాలనే నానుడి ఉండడంతో ప్రజలు కొనుగోలు చేసేందుకు ఆసక్తి చూపారు.